తెలుగు లోగిళ్లలో ఉగాది వేడుకలు

- శోభకృత్‌నామ సంవత్సరానికి వీడ్కోలు..
- క్రోధినామ సంవత్సరానికి స్వాగతం
- ఇష్టదైవాలకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు

గద్వాలటౌన్, ఏప్రిల్ 9: శోభకృత్ నామ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ.. క్రోధి నామ సంవత్సరాన్ని స్వాగతిస్తూ తెలుగు లోగిళ్లలో తొలి వేడుకైన ఉగాదిని జిల్లా కేంద్రంలో మంగళవారం ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. తెల్లవారు జామున తలస్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి ఇష్టదైవాలను దర్శించుకున్నారు. షడ్రుచుల పచ్చడిని తయారు చేసి అందరికీ పంచుతూ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. జిల్లా కేంద్రంలో గ్రామ దేవతలుగా కొలువుదీరిన సుంకులమ్మ, ఈదమ్మ అమ్మవార్లకు భక్తులు తొలి నైవేద్యాలు సమర్పించారు. అలాగే గద్వాల కోటలోని భూలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయంతోపాటు వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహించారు. ఆయా ఆలయాల్లో స్వామివారిని దర్శించుకునేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, ఏప్రిల్ 9 : మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం ప్రజలు ఉగాది వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో సాయంత్రం వేదపండితులు పంచాంగం చదివి వినిపించారు.

అయిజ మండలంలో..

అయిజ, ఏప్రిల్ 9 : ఉగాది పండుగ పర్వదినం వేడుకలను మున్సిపాలిటీతోపాటు మండల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. మంగళవారం అయిజ పట్టణంతోపాటు ఉత్తనూరు, పులికల్, మేడికొండ, టీటీదొడ్డి, సింధనూరు, భూంపురం, కుటుకనూరు, ఉప్పల తదితర గ్రామాల ప్రజలు క్రోధి నామ సంవత్సరానికి స్వాగతం పలికారు. అంతకు ముందు ఉగాది పచ్చడిని కుటుంబసభ్యులతోపాటు, బంధువులకు పంచిపెట్టారు. ఆలయాల్లో పురోహితులు పంచాంగం చదివి వినిపించారు. ఉగాది పండుగ రోజున వ్యవసాయ పనులకు శ్రీకారం చుడితే పంటలు పండుతాయనే నమ్మకంతో ఉదయాన్నే రైతులు పొలాలకు చేరి ఎద్దులు, వ్యవసాయ పనిముట్లకు పూజలు చేసి దుక్కులు దున్ని పనులను ఆరంభించారు.

ఆత్మకూరులో ఇంటి ముందు గుడిపాడువ నిర్వహిస్తున్న చిన్నారులు

వడ్డేపల్లి మండలంలో..

వడ్డేపల్లి, ఏప్రిల్ 9: క్రోధి నామ సంవత్సరంలో తమ జాతకాలను, కాలమాన పరిస్థితులను తెలుసుకోవడానికి ఆయా గ్రామాల్లో పంచాంగకర్తలను సంప్రదించి విషయాలను అడిగి తెలుసుకున్నారు. మంగళవారం శాంతినగర్‌లో వేద పండితుడు భాస్కరాచారి వర్షాభావ పరిస్థితులు, తమ జాతక విశేషాలను ప్రజలకు వివరించారు. రైతులు పొలం పనులకు శ్రీకారం చుట్టారు. ప్రజలు వివిధ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి ఉగాది పచ్చడిని ఆరగించారు.

కేటీదొడ్డి మండలంలో..

కేటీదొడ్డి, ఏప్రిల్ 9: మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో మంగళవారం ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయాలు కిక్కిరిసిపోయాయి. పలు గ్రామాల్లో ఆలయాల్లో ఉగాది పచ్చడి తయారు చేసి పంచి పెట్టారు. పాగుంట వెంకన్న స్వామి వారికి పల్లకీ సేవ నిర్వహించి ఆలయంలో స్వామివారి రథోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పాన్‌గల్ మండలంలో..

పాన్‌గల్, ఏప్రిల్ 9 : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రజలు ఉగాది సంబురాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ పండుగకు ఇండ్లను శుద్ధి చేసి ఇంటి దర్వాజకు మామిడి తోరణాలు అలంకరించి, కొత్తకుండల్లో షడ్రుచులతో చేసిన పచ్చడితో ఇష్టదైవాలకు నైవేద్యం సమర్పించారు. సాయంత్రం మండలంలోని ఆయా ఆలయాల్లో పండితులు పంచాంగాలు, పేరు బలాలు వినిపించారు.

పెబ్బేరులో ఉగాది పచ్చడి పంపిణీ

పెబ్బేరు, ఏప్రిల్ 9: మండలంలో తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణానికి చెందిన హిందూ జాగృతి ఆధ్వర్యంలో సుభాశ్‌చౌరస్తాలో సాంప్రదాయంగా ఉగాది పచ్చడిని తయారు చేసి పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్సై హరిప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు.

పంచాంగ శ్రవణం

పెబ్బేరు, ఏప్రిల్ 9: క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా పెబ్బేరు మండలంలోని పలు ఆలయాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. స్థానిక హైస్కూలు వద్ద ఉన్న భక్తాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం సాయంత్రం పురోహితులు నాయకంటి వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రె స్వామి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

గట్టు మండలంలో..

గట్టు, ఏప్రిల్ 9: మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ఉగాది పర్వదినాన్ని ప్రజలు మంగళవారం ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వివిధ ఆలయాలను దర్శించుకున్న ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. ఇంటింటా ఉగాది పచ్చడితోపాటు పిండి వంటలను ఆరగించారు. వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో పంచాంగాన్ని వినిపించారు. రైతులు తమ పంట పొలాలను దుక్కి దున్ని వానకాలానికి సమాయత్తం అవుతున్నామని చాటిచెప్పారు. చిన్నారులు, పెద్దలు కొత్త దుస్తులు ధరించారు.

పెబ్బేరులో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్

ఊరూరా ఉగాది సంబురాలు

ఆత్మకూరు, ఏప్రిల్ 9: ఉగాది పర్వదినాన్ని మంగళవారం మండలం వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఇండ్లను మామిడి తోరణాలతో అలంకరించి, మట్టి కుండల్లో షడ్రుచులతో కూడిన పచ్చడిని చేసి ఆరగించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పూజారులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఆత్మకూరు షిరిడి సాయిబాబా మందిరంలో గుడిపాడువ వేడుకలు నిర్వహించారు. పట్టణంలో చాలా మంది ఇండ్ల ముందు నూతన వస్త్రాన్ని జెండా గా ఎగురవేసి గుడిపాడువ జరుపుకొన్నారు. వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రముఖ పండితుడు జ్యోషి గుండాచారి పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రీ యాదవ్, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ పాల్గొన్నారు.

మల్దకల్ మండలంలో..

మల్దకల్, ఏప్రిల్ 9: మండలకేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో ఉగాది పండుగను మంగళవారం ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. రైతులు వ్యవసాయ పొలాల్లో ఎద్దులు, పనిముట్లకు ప్రత్యేక పూజలు చేసి దుక్కి దున్నడం (సాగు)ను ప్రారంభించారు. ఈ సారి సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు మంచిగా పండాలని మొక్కుకున్నారు. అలాగే మండల కేంద్రంలో వెలిసిన లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంతోపాటు గ్రామచావిడిలోని దశమికట్ట వద్ద ఆలయ పురోహితుడు రమేశాచారి, మధుసూదనాచారి ఆధ్వర్యంలో పంచాంగం వినిపించారు. అనంతరం షడ్రుచులతో ఉగాది పచ్చడిని తెలుగు(బెస్త) కులస్తులు కొత్త కుండల్లో తయారు చేసి ప్రజలకు పంపిణీ చేశారు. అలాగే ఎల్కూర్, బిజ్వారం, పాల్వాయి, అమరవాయి, తాటికుంట, విఠలాపురం, కుర్తి రావులచెర్వు, మద్దెలబండ, సద్దలలోనిపల్లి తదితర గ్రామాల్లో పురోహితులు పంచాంగం వినిపించారు. కార్యక్రమంలో చైర్మన్ ప్రహ్లాదరావు, బాబురావు, వెంకోబరావు, తిమ్మప్ప, పెద్దమల్దన్న, తిమ్మప్ప, నర్సింహులు, పరశురాముడు, గోవిందు, పూజారులు, పాల్గొన్నారు.



మల్దకల్‌లో పంచాంగాన్ని పఠిస్తున్న అర్చకులు

గోపాల్‌పేట మండలంలో..

గోపాల్‌పేట, ఏప్రిల్ 9: ఉగాది పండుగను ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజలు మంగళవారం ఆనందోత్సహాలతో ఘనంగా జరుపుకొన్నారు. ఉగాది సందర్భంగా ప్రత్యేక వంటకాలు, షడ్రుచులతో తయారు చేసిన పచ్చడి ఆరగించారు. సాయంకాలం ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ చేశారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట,ఏప్రిల్ 9: పట్టణంలోని రామాలయం, వెంకటగిరి ఆలయంలో మంగళవారం సాయంత్రం క్రోధినామ సంవత్సరాన్ని పురస్కరించుకొని వేదపండితుల పంచాంగం వినిపించారు. ఈ ఏడాది వర్షాలు పుష్కలంగా కురిసి పంటలు బాగా పండుతాయని రైతులు సుభిక్షింగా ఉంటారని తెలిపారు. ప్రస్తుతం కరువు కటకాల నుంచి విముక్తి కలుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో పండితులు రాఘవేందర్, శ్రీనివాస్‌రెడ్డి, బాలనారాయణ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

మదనాపురం మండలంలో..

మదనాపురం, ఏప్రిల్ 9: క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని మండల ప్రజలు ఉత్సాహంగా జరుపుకొన్నారు. కొన్నూరు తండా ఆలయంలో వేదపండితులు గోపిస్వామి, పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల పూజకు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి, శివాలయం, వాసవీ కన్యకాపరమేశ్వరీ, సీతారాముల ఆలయాల్లో అర్చకులు సాయిమిత్ర ఆధ్వర్యంలో విశిష్ట పూజలు నిర్వహించారు. సాయంత్రం గోపాలకృష్ణ (గురుస్వామి) పంచాంగం వినిపించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రంజిత్‌కుమార్, కమిటీ సభ్యులు కిష్టయ్య, శ్రీనుచారి, సాంబశివుడు, రాంరెడ్డి, నాగన్నయాదవ్, వడ్డెకృష్ణ, శేఖరాచారి తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

ఈడిగోనిపల్లిలో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

అయిజ రూరల్, ఏప్రిల్ 9 : ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ఈడిగోనిపలిలో మంగళవారం గ్రామ పెద్దలు కోడిపుంజు తిమ్మప్ప, బడేసాబ్ యాదవ్, గోవిందు కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సమానంగా స్వీకరించాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామస్తులు చిన్నసోమన్న, లింగం సోమన్న, మల్లక ల్, నడిపెన్న, నరేశ్, నర్సింహులు, కృష్ణ, పరమేశ్, గన్నయ్య పాల్గొన్నారు.

అమరచింతలో ఎద్దుల గిరుక పోటీలు

వెండికడి యాలను అందజేస్తున్న దాత

అమరచింత, ఏప్రిల్ 9: ఉగాది పండుగ సందర్భంగా మంగళవారం మండల ప్రజలు కొత్త దుస్తులను ధరించడంతో పాటు తీపి, వగరు, పులుపు, చేదుతో తయారు చేసిన పచ్చడి, తీపివంటలతో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వేదపండితులు ప్రతి ఏడాది మాదిరిగానే ఆంజనేయస్వామి ఆలయం వద్ద కొత్త సంవత్సరం పంచాంగ శ్రవణం నిర్వహించగా, పట్టణంలోని దశమికట్ట వద్ద రామ్‌నగర్ యూత్ ఆధ్వర్యంలో ఉగాది పండుగను పురస్కరించుకొని ఎద్దులకు గిరుకలాగుడు పోటీలు నిర్వహించారు. రైతులు పెద్ద ఎత్తున తమ ఎద్దులతో పోటీల్లో పాల్గొనగా, మొదటి స్థానంలో కొంకనోనిపల్లి వెంకటన్న ఎద్దులు నిలువుగా, రెండోస్థానంలో సత్యనారాయణ, మూడోస్థానంలో రాజన్న ఎద్దులు ఉండగా వార్డు పెద్దలు మేర్వరాజు సొంత డబ్బులుతో బహుమతులను అందజేశారు. మొదట స్థానంలో నిలిచిన ఎద్దుల యాజమానికి వెండి కడియాలు, మిగిలిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని ఎద్దుల గిరుకపోటీలను తిలకించారు.

అమరవాయిలో క్రికెట్ పోటీలు ప్రారంభం

క్రీడాకారులనుప రిచయం చేసుకుంటున్న ఎంపీటీసీ పెద్దగోపాల్‌రెడ్డి

మల్దకల్, ఏప్రిల్ 9: మండలంలోని అమరవాయిలో ఉగాది పండుగను పురస్కరించుకొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎంపీటీసీ పెద్దగోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తూంక్రిష్ణారెడ్డి హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో లక్ష్మన్న, వెంకటేశ్, క్రీడాకారులు, యువకులుపా ల్గొన్నారు.

బండలాగుడు పోటీలు

మల్దకల్, ఏప్రిల్ 9: మండలంలోని అమరవాయిలో ఉగాది పండుగను పురస్కరించుకొని మంగళవారం ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులు ఎద్దులు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. తెలుగు మద్దిలేటి ఎద్దులు 3100 ఫీట్ల దూరం బండను లాగి మొదటి విజేతగా నిలిచింది. ఎద్దుల యజమానికి మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి రూ.20వేల నగదును అందజేశారు. రెండో విజేతగా దస్తగిరి బేగ్ ఎద్దులు 3050 ఫీట్ల దూరంబండను లాగగా.. ఈ ఎద్దుల యజమానికి గ్రామానికి చెందిన కోలట్ల కిష్టన్న రూ.15 వేలు నగదును అందజేశారు. మూడో విజేతగా ఉప్పరి కిష్టన్న ఎద్దులు నిలువగా వీరికి ఎంపీటీసీ పెద్దగోపాల్ రెడ్డి రూ.10వేలు నగదును అందజేశారు. నాలుగో విజేతగా లక్ష్మన్న ఎద్దులు నిలువగా వీరికి తూం కృష్ణారెడ్డి రూ.5వేల నగదును అందజేశారు. ఐదో విజేతగా కృష్ణమూర్తి ఎద్దులు నిలువగా వీరికి వెంకటేశ్వర్‌రెడ్డి రూ.3వేల నగదును అందజేశారు. అలాగే డీలర్ తిమ్మారెడ్డి, మాజీ సర్పంచ్ జాన్‌లు చెరో రూ.2వేల నగదును ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

నాగపూర్‌లో కబడ్డీ పోటీలు ప్రారంభం

విజేతలతో గ్రామ పెద్దలు

గోపాల్‌పేట, ఏప్రిల్ 9: రేవల్లి మండలంలోని నాగపూర్‌లో మంగళవారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని కబడ్డీ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేత జట్టుకు నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి ప్రవీణ్ జట్టుకు రూ.2,016, రెండో బహుమతి నవీన్ జట్టుకు రూ.1,016 నగదును అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ రఘుయాదవ్, మాజీ సర్పంచు పాపులు, గ్రామస్తులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలి

- వనపర్తి ఎస్పీ రక్షితామూర్తి

వనపర్తి టౌన్, ఏప్రిల్ 9: క్రోధి నామ తెలుగు సంవత్సర ప్రారంభ నేపథ్యంలో ప్రజలకు శుభం కలగాలని, ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని ఎస్పీ రక్షితామూర్తి ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో జిల్లా అన్నిరంగాల్లో మెరుగైన అభివృద్ధిని సాధించి ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంస్కృతి, సాంప్రదాయాలు చాటి చెప్పేలా ఉగాదిని సంతోషంగా జరుపుకోవాలని కోరా రు. అదేవిధంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

మల్దకల్, ఏప్రిల్ 9: గట్టు మండలం గొర్లఖాన్‌దొడ్డికి చెందిన పాలెం వీరన్న ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్‌గౌడ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. పాలెం వీరన్న అదే గ్రామంలోని వాగు నుంచి ఇసుకను రాత్రి వేళల్లో ట్రాక్టర్ ద్వారా తాటికుంటకు అనుమతి లేకుండా తరలిస్తుండగా బీట్ అధికారులు పట్టుకున్నట్లు తెలిపారు. ఇసుకకు సం బంధించిన లైసెన్స్, ఇతర ఎలాంటి పత్రాలు లేనందున ట్రాక్టర్‌తో పాటు వీరన్నపై కేసు నమోదు చేశామన్నారు.

పెద్దమ్మ గుడికి సౌండ్ సిస్టం వితరణ

వనపర్తి టౌన్, ఏప్రిల్ 9: జిల్లా కేంద్రంలోని గాంధీచౌక్ పెద్దమ్మ ఆలయానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మిత్రబృందం సౌండ్ సిస్టంను మంగళవారం అందజేశారు. క్రోధి నామ సంవత్సరంలో అమ్మవారి అనుగ్రహం ప్రతిఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు. సౌండ్ సిస్టం వితరణ చేసిన వారిలో సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్‌యాదవ్, సురేందర్ రెడ్డి, జక్కుల రాములుయాదవ్, జగన్‌మోహన్‌రెడ్డి, రవిసాగర్, వెంకట్‌నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీను, బాలస్వామియాదవ్ తదితరులు ఉన్నారు.

ఇఫ్తార్ విందుకు హాజరై ఎమ్మెల్యే

వనపర్తి టౌన్, ఏప్రిల్ 9: జిల్లా కేంద్రంలోని బసవన్న గడ్డ మదీన మసీదు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మేఘారెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా పాన్‌గల్ రోడ్డులో ఉన్న ఈద్గా మసీదులో మెకానిక్ శ్రీనివాసులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరై ముస్లింలతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుట్టపాగల మహేశ్, కాంగ్రెస్ నాయకులు చీర్ల చందర్, కౌన్సిలర్లు నక్క రాములు, సత్యంసాగర్ , నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

చిన్నంబావి, ఏప్రిల్ 9: మండలంలోని పెద్దదగడకు చెందిన కనమోని నర్సింహ అనారోగ్యంతో మంగళవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మృతుడి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అదేవిధంగా మృతి విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు జూపల్లి అరుణ్‌కు తెలియజేయడంతో రూ.10వేల ఆర్థిక సాయాన్ని అందజేయాలని ఆదేశించారు. ఆయన పంపిన ఆర్థిక సాయాన్ని నాయకులు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కుర్మయ్య, శ్రీనివాసులు, టీచర్ వెంకటేశ్, రజినీబాబు, వెంకటేశ్, నరేశ్, యుగంధర్‌గౌడ్, రవి తదితరులు ఉన్నారు.

పండుగ పూట..తాగునీటికి తండ్లాట

గోపాల్‌పేట, ఏప్రిల్ 9: మండలంలోని బుద్ధారంలో పండుగ పూట గ్రామస్తులకు తాగు నీటికి తండ్లాట తప్పలేదు. గ్రామంలోని 3,4,5 వార్డు ప్రజలకు సప్లై అయ్యే మిషన్ భగీరథ నీటి ట్యాంకు కెపాసిటీ తక్కువగా ఉండడం చేత, ఆయా వార్డు ప్రజలకు నీళ్లు సరిపోక, ఉన్న గ్రామ పంచాయతీ బోర్లు నీళ్లు ఇవ్వక పోవడంతో ఇటీవలే కొత్త బోర్లు వేయించారు. వాటిలో కూడా అంతంత మాత్రంగానే నీళ్లు రావడంతో నీళ్ల కోసం మహిళలు అష్ట కష్టాలు పడుతున్నారు. పండుగ పూట బిందెలు పట్టుకొని ఊరంతా తిరిగి ఎక్కడ నీళ్లు దొరికితే అక్కడ తెచ్చుకొని కాలం వెళ్ల దీసే దుస్థితి నెలకొంది. సంబంధిత అధికారులు తక్షణమే చొరవ తీసుకొని తాగునీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బుద్ధారంలో తాగు నీటి కోసం బిందెలతో బోర్ల వద్ద ఎదురు చూస్తున్న మహిళలు

మసీదుల వద్ద పారిశుధ్య పనులు

మసీదు వద్ద శుభ్రం చేస్తున్న సిబ్బంది

కొత్తకోట, ఏప్రిల్ 9: రంజాన్ పండును పురస్కరించుకొని పట్టణంలోని జమా మసీదు పరిసరాలను మున్సిపల్ సిబ్బంది మంగళవారం శుభ్రం చేయించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని ఆదేశం మేరకు పట్టణంలోని వివిధ మసీదుల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లించి తాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ సుకేశిని, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్‌కు కౌన్సిలర్ ఖాజామైనుద్దీన్, కోఆప్షన్ సభ్యులు వహీద్, వసీం కృతజ్ఞతలు తెలిపారు.

30 పడకల స్థాయికి పెంచాలి

గట్టు, ఏప్రిల్ 9: గట్టు దవాఖానను 30 పడకల స్థాయికి పెంచాలని ఐద్వా జిల్లా కార్యదర్శి నర్మద డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు స్థానిక ఐద్వా మహిళా నాయకులతో కలిసి మంగళవారం గట్టు దవాఖానను సందర్శించారు. ఈ సందర్భంగా నర్మద మాట్లాడుతూ.. కర్ణాటక సరిహద్దులో ఉన్న గట్టు దవాఖానకు ప్రతిరోజూ అధికసంఖ్యలో రోగులు వస్తుంటారన్నారు. దవాఖానకు వచ్చే గర్భిణుల సంఖ్య కూడా రోజురోజుకూ పెరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో దవాఖానకు అవసరమయ్యే సౌకర్యాలన్నింటినీ కల్పించి ఖాళీగా ఉన్న పోస్టులన్నింటినీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గోవిందమ్మ, జయమ్మ, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తిమృతి

గట్టు, ఏప్రిల్ 9: కర్ణాటకలోని గుల్బర్గా జిల్లా శాఖాపూర్ వద్ద చోటుచేసుకున్న రోడ్డుప్రమాదంలో గట్టు మండలం సల్కాపురం వాసి మృతిచెందిన ఘటన మంగళవారం చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఆంజనేయులు(అంజి) గ్రామంలో ఉపాధి హామీ పనికి వెళ్లివచ్చిన తర్వాత భార్య నాగమ్మను తీసుకు రావడానికి కర్ణాటకలోని శాఖాపూర్‌కు బయలుదేరాడు. గ్రామ స్టేజీ వద్ద బస్సు దిగిరోడ్డు దాటుతుండగా ఓ వాహనం వచ్చి ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు.

చలివేంద్రం ఏర్పాటు

అయిజ రూరల్, ఏప్రిల్ 9 : మండలంలోని చిన్నతాండ్రపాడులో భగత్‌సింగ్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రాన్ని కర్నూల్ జిల్లా విని యోగదారుల ఫోరం చైర్మన్ కరణం కిశోర్‌కుమార్ మంగళవారం గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయ న వేసవిని దృష్టిలో ఉంచుకొని గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన భగత్‌సింగ్ యూత్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో భగత్‌సింగ్ యూత్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నతాండ్రపాడులో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కిశోర్‌కుమార్

రూ.96వేల నగదు సీజ్

ఉండవెల్లి, ఏప్రిల్ 9 : రూ.96 వేల నగదును పట్టుకొన్న ఘటన ఉండవెల్లి మండలం పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద మంగళవారం చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కడప జిల్లాకు చెందిన నరేశ్ రూ.96వేలు తన వెంట ఉంచుకొని కర్నూలు మీదుగా ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్నాడు. పుల్లూరు టోల్‌ప్లాజా వద్ద ఆర్టీసీ బస్సుని తనిఖీ చేయగా నరేశ్ వద్ద రూ.96వేలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో వాటిని సీజ్ చేసినట్లు ఎస్సై వెల్లడించారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మల్దకల్, ఏప్రిల్ 9: మండల కేంద్రంలో సోమవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా బొలేరోలో కర్ణాటకకు తరిలిస్తుండగా పట్టుకొని ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్‌గౌడ్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. ధరూర్ మండలానికి చెందిన ఎరుకలి వెంకటేశ్, మల్దకల్ మండల కేంద్రానికి చెందిన ఎరుకలి రంగస్వామి కలిసి ఇంటింటికీ తిరిగి రేషన్ బియ్యాన్ని కొనుకోలు చేశారు. వీటిని అధిక ధరలకు అమ్మేందుకు కర్ణాటక ప్రాంతానికి తరలిస్తున్నట్లు వచ్చిన నమ్మదగ్గిన సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి బస్టాండ్ ప్రాంతంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా.. బొలేరోలో 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. వెంటనే పోలీస్‌స్టేషన్‌కు వాహనాన్ని తరలించి ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.

చీనీతోటకు నిప్పటించిన దుండగులు

- రూ. 3లక్షల ఆస్తి నష్టం

మల్దకల్, ఏప్రిల్ 9: మ